PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 26-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 114 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083







## గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు

- సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు



మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. పేజి 2లో

### జగన్ హయాంలో తిరుమల భ్రష్టు



2 లో

### పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడుల వంచుతాం
కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



2 లో

### ఎఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు
ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన



2 లో

## జగన్‌కు జ్వరం.. కార్యక్రమాలు రద్దు



వైసిపి అధినేత వైఎస్.జగన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న కారణంగా డాక్టర్ల సూచన మేరకు బుధవారం)కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ మేరకు వైసిపి ఎక్స్ వేదికగా ఈ ప్రకటనను విడుదల చేసింది.
పేజి 2లో

### కానిస్టేబుళ్లను మోసగించిన ఏఎస్సైపై కేసు



2 లో

# రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి దర్ల ధర్మేంద్ర

**నమస్తే ఇందూర్: హనుమకొండ,**



రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రిటైర్మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దర్ల ధర్మేంద్ర డిమాండ్ చేశారు. తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన కమిటీ, ప్రభుత్వ పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు సమీపంలో నిర్వహించిన ఒకరోజు రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. మార్చి 2024 నుంచి సెప్టెంబర్ 2025 వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు 20 నెలలు గడిచినా విడుదల కాకపోవడం దారుణమన్నారు. బకాయిల జాప్యంతో పెన్షనర్లు మానసిక, శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఈ. నర్సింహారెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వాంకిడి మండలం లో కేంద్రం గ్రామ పంచాయతీ లొల్లి మేము వార్డు సభ్యులము కాదు

**నమస్తే ఇందూర్ న్యూస్ కొమురం భీమ్**



వాంకిడి గ్రామ పంచాయతీ సమావేశంలో ఉద్రక్తత నెలకొంది కూర్చోవడానికి కుర్చీలు ఇవ్వకుండా అధికారులు తమన అవమానపరిచారని మహిళ వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి శివ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందే స్టేజిపై15 కుర్చీలు వేసిన అధికారులు సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి రాగానే కూర్చోవాల్సిన ఏడు కుర్చీలు తీసివేశారు వార్డు సభ్యులు మండిపడ్డారు. తాము వార్డు సభ్యులం కాదా అంటూ నిలదీశారు.

# గీసుగొండ ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**నమస్తే ఇందూర్: గీసుగొండ,**



ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ (పీఎస్ఎం) ఎన్జీవో ఆధ్వర్యంలో గీసుగొండ ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో డాక్టర్ పాల్ విశ్వనాథం నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు ఏపీఎం ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించదగినవని అన్నారు. క్రిస్మస్ శాంతి, త్యాగం, విశ్వాసం, ప్రేమ, కరుణ, దయ, నిరీక్షణ వంటి విలువలను లోకానికి చాటే పర్వదినమని పేర్కొన్నారు. యేసు ప్రభువు తన జీవితం ద్వారా మానవాళికి ఆదర్శప్రాయంగా నిలిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ సిహెచ్ పాల్, కుట్టు మిషన్ టీచర్ సునీత, సీసీలు సురేష్, నర్సయ్య, శ్రీలత, ఎంఎస్ఏ జయంతిక, ఆపరేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల స్వేచ్ఛకు భంగం: గ్రామ కార్యదర్శిపై ఫిర్యాదు



**నమస్తే ఇందూర్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రొడ్డ శంకర్, డిసెంబర్:24**

విధి నిర్వహణలో భాగంగా న్యూస్ కవరేజ్ కోసం వాంకిడి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లిన జర్నలిస్టుపై గ్రామ కార్యదర్శి శివకుమార్ దురుసుగా, అవమానకరంగా ప్రవర్తించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై బాధిత జర్నలిస్టు వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం, గ్రామపంచాయతీ కార్యాలయంలో కవర్ చేసుకుంటుండగా శివకుమార్ "మీరు ఎవరు? ఇక్కడికి ఎందుకు వచ్చారు?" అని అనుచితంగా ప్రశ్నించారని, తాము రిపోర్టర్లమని చెప్పినా వినకుండా బయటకు వెళ్లాలని బెదిరించినట్లు చెప్పారు.అదేవిధంగా వ్యక్తిగత వివరాలు అడిగి, ఫోన్ ద్వారా ఇతరులకు సమాచారం ఇచ్చి జర్నలిస్టులను అక్కడ ఉండనివ్వవద్దంటూ హెచ్చరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది జర్నలిస్టుల వృత్తి స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాక, బహిరంగ అవమాన మరియు బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదుదారు తెలిపారు.గ్రామ కార్యదర్శి శివకుమార్‌పై తగిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులు కోరారు. వాంకిడి పోలీసులు ఫిర్యాదు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.

# గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు

మొదటి పేజీ తరువాయి

ములుగు,డిసెంబర్24: ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా.ఈ సారిగా నూతనంగా నిర్మించిన గద్దెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్క-సారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గద్దెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.

# జగన్ హయాంలో తిరుమల భ్రష్టు

మొదటి పేజీ తరువాయి

**కల్తీ నెయ్యి వ్యవహారాలు బయటపడుతున్నాయి**

**విలేకర్లతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

అమరావతి,డిసెంబర్24:జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీలో అనేక అవినీతి కార్యక్రమాలు జరిగాయని.. అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సైతం సంచలన విషయాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులనే కాకుండా.. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులను కూడా అనేక ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. అంతేకాదు.. తిరుమల వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పించే విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిం దంటూ మండిపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నేడు ఆయన నేడు బయటకు వచ్చి ఎటువంటి అక్రమాలు జరగలేదని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ పాలనలో అన్నప్రసాదంలో కానీ, వసతి విషయంలో కానీ అక్రమాలన్నీటిని బయటకు తీస్తున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి అని.. ఆ రోజు 90 శాతానికి పైగా సామన్య భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగే, లడ్డు ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిని కూడా అన్ని పరీక్షలు నిర్వహించి తరువాతే లడ్డు తయారీకి ఉపయోగిస్తున్నామని వివరించారు. ఇవన్నీ చూసి ఓర్వలేక.. పత్రికల ద్వారా తిరుమలపై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారంటూ వైసీపీ నాయకులపై మండిపడ్డారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ పదవిని కట్టబెట్టడమే గత ప్రభుత్వ తప్పు అని ప్రజలందరూ అనుకుంటున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. ఇది చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులుగా వచ్చాయన్నారు. దీంతో దేశం మొత్తం ఆంధ్రరాష్ట్ర పురోగతి చూస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్,డిసెంబర్24:గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# జగన్‌కు జ్వరం.. కార్యక్రమాలు రద్దు

మొదటి పేజీ తరువాయి



పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ ఇడుపులపాయలో ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే, మధ్యాహ్నం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, అనారోగ్యం కారణంగా ఈ కార్యక్రమాలు రద్దయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం పులివెందుల సీఎస్ఐ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొనే అవకాశం ఉంది.

# ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

మొదటి పేజీ తరువాయి

ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శు భాకాంక్షలు తెలిపారు.బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

మొదటి పేజీ తరువాయి

ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు.ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

# మమ్మల్ని బాధపెట్టిన ఎవర్నీ విడిచిపెట్టం:

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాజకీయంగా ఎదుర్కోలేకే.. తన కుటుంబం, వ్యక్తిగత సహాయకుడి(పీఏ)పై నింద మోపారని ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఎలాంటి తప్పు చేయకపోయినా తీవ్ర ఆరోపణలు చేశారని చెప్పారు. "వాస్తవాలు తెలుసుకోకుండా కొన్ని ఛానళ్లు నా కుటుంబాన్ని అభాసుపాల్జేశాయి. నెల రోజుల పాటు నన్ను ఎంతో బాధపెట్టారు. నన్ను, నా కుమారుడిని బాధపెట్టిన ఎవర్నీ విడిచిపెట్టేది లేదు. ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ చేయాలని సైబర్ క్రైమ్ అధికారులను కోరా" అని సంధ్యారాణి తెలిపారు.

మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) సతీశ్, ఆమె కుమారుడిపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మంగళవారం స్పష్టం చేశారు. వాట్సప్‌లో అసభ్యకర సమాచారం పంపినట్లు ఓ మహిళ చేసిన ఆరోపణల్లో నిజం లేదని చెప్పారు. ఈ నేపథ్యంలో మంత్రి నేడు మాట్లాడారు.

# 'సృష్టి' కేసులో బెయిల్‌పై వచ్చి.. చిన్నారులను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలింది" అని డీసీపీ తెలిపారు.

# కానిస్టేబుళ్లను మోసగించిన ఏఎస్సైపై కేసు

మొదటి పేజీ తరువాయి

గాజువాక (విశాఖ): నగరంలోని గాజువాక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైపై కేసు నమోదైంది. 2023లో నలుగురు కానిస్టేబుళ్ల నుంచి అధిక వడ్డీ ఆశ చూపి రూ.15 లక్షల వరకు వసూలుచేసిన ఏఎస్సై మోతుపల్లి నర్సింహరాజుపై కేసు నమోదు చేసినట్లు సీఐ పార్థసారథి తెలిపారు. సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. 2023 జూన్‌లో ట్రాఫిక్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తున్న నర్సింహరాజు సహచర కానిస్టేబుళ్లు సన్యాసినాయుడు, శేఖర్, త్రినాథ్, రవి, నానాజీల నుంచి రూ.15.30 లక్షలను అధిక వడ్డీ ఆశ చూపి తీసుకున్నాడు. రూ.లక్షకు రూ.10 వేలు చొప్పున రెండు నెలల పాటు వడ్డీ చెల్లించాడు. ఆ తర్వాత నుంచి తాను షేర్‌మార్కెట్‌లో క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్‌లో నష్టపోయానని తప్పించుకుంటూ వచ్చాడు. రోజులు గడిచిపోతున్నా న్యాయం జరగకపోవడంతో కానిస్టేబుల్ సన్యాసినాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం దీనిపై విచారణ చేస్తున్నట్లు సీఐ పార్థసారథి తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన గౌడ కులస్తులకు సన్మానం.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

కొమురవెల్లి కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన గౌడ కులస్తులైన సర్పంచ్ అభ్యర్థులను వార్డు మెంబర్లను కొమురవెల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు మెరుగు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థులను వార్డు మెంబర్లను సన్మానించడం జరిగింది.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నీవాళ్లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మండల గౌడ సంఘం అధ్యక్షులు మెరుగు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కొమరవెల్లి మండలంలో నలుగురు సర్పంచ్ అభ్యర్థుల పోటీ చేయగా ముగ్గురు గెలిచారని అలాగే 11 మంది వార్డు మెంబర్లు కూడా గెలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు .రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా పార్టీ ఏదైనా కులం తరపున ఎవరు నిలబడిన వారికి మన వంతు సహాయం చేసి గెలిపించుకునే బాధ్యత మన గౌడ కులస్తులందరికీ ఉందని అన్నారు .మాజీ పిఎసిఎస్ చైర్మన్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఇకముందు రాబోయే ఎన్నికల్లో కూడా గౌడ కులస్తులు ఐక్యతగా ఉండి మనలో మనం పోటీ పడకుండా మనలో ఒకరిని ముందుండి గెలిపించుకోవాలని అన్నారు . రసులాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ మాట్లాడుతూ గెలిచిన మన సర్పంచ్ అభ్యర్థులందరూ మన కులం బాగు కోసం అహర్నిశలు కష్టపడాలని అలాగే సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద గౌడ కులస్తుల నిత్య అన్నదాన సత్రం కోసం గతంలో పలుమార్లు కలెక్టర్ ని కలవడం జరిగిందని అలాగే ఎమ్మెల్యే కు,మంత్రికి పలుమార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఇప్పుడు గెలిచిన సర్పంచులు



అందరూ గౌడ నిత్య అన్నదాన సత్రం కోసం కృషి చేయాలని అలా చేయడం వలన ఒక్కమన మండలానికే కాకుండా రాష్ట్రంలో ఉన్న గౌడ కులస్తులందరికీ మంచి జరుగుతుందని అన్నారు. మండలంలో అత్యధికంగా ముగ్గురు సర్పంచులు గా మనమే ఉన్నామని మీరందరూ ఒకటిగా ఉండి గౌడ సత్రం ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు అలాగే రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా గౌడ కులస్తులు అందరూ ఒకటిగా ఉండి మన కులస్తులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యం నరసింహులు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ గురువయ్య గౌడ్ మల్లేశం గౌడ్ రాజు గౌడ్ విజయ్ కుమార్ గౌడ్ నరేష్ గౌడ్ కన్నయ్య గౌడ్ నాగరాజు గౌడ్, యాదగిరి గౌడ్, గౌడ సంఘం అన్ని గ్రామాల అధ్యక్షులు మరియు కుల పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ మల్లేశంను సన్మానించిన సందీప్ రెడ్డి.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దూరు గ్రామ సర్పంచ్ గా మల్లేశం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి మల్లేశం ను ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించారు అని సందీప్ రెడ్డి ఆకాంక్షించారు.

# అమ్మాయిని దత్తత తీసుకున్న అందే అమల విజయ్ కుమార్ దంపతులు.



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మరణించింది వారికి ముగ్గురు సంతానం వారిలో పెద్ద కూతురు ఆరుసంవత్సరాలు.. శ్రేష్టను చేర్యాల పట్టణానికి చెందిన సంఘ సేవకులు అమల విజయ్ కుమార్ క్రిస్మస్ రోజున దత్తత తీసుకోవడం జరిగింది.

# జాతీయ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఆవుల బాలనందం గారి 80 వ జయంతిని ఘనంగా నిర్వహించారు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25 గంభీరావుపేట మండల రిపోర్టర్**

ఈరోజు గంభీరావుపేట మండలం పంచశీల విజ్ఞాన కేంద్రం లో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం జాతీయ మాలల ఐక్యవేదిక మండల అధ్యక్షులు లక్కం బాబు ఆధ్వర్యంలో జాతీయ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఆవుల బాలనాదం గారి 80 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ బాలనాదం గారు



ఉద్యోగాన్ని వదిలిపెట్టి మాలల అభ్యున్నతి కోసం కృషి చేశారు హైదరాబాదులోని కోటి లో ఉన్న ఇల్లు అమ్మి మాలల ఐక్యవేదిక ఏర్పాటు కోసం కృషి చేశారు జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాలలోని మా మాలలను ఏకతాటి పైకి తెచ్చి మన హక్కుల కోసం పోరాడాలని తెలియజేశారు మన రాష్ట్రమంతటా తిరిగి అన్ని జిల్లాలలో కార్యవర్గ సభ్యులందరికీ కలిసి మనమందరం ఐక్యంగా ముందుకు సాగాలని తెలియజేశారు ఆవుల బాలనాథం అన్నగారి ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి వార్డు మెంబర్ రెడ్డి మల్ల రాజనర్సు బరిగెల అభిలాష్ షడ్రాక్ లక్కం నాంపల్లి బరిగెల సురేష్ దోసల రామచంద్రం కడారి బాబు మద్దెల బాలరాజు కడారి రాజు తదితరులు పాల్గొన్నారు

# మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**- సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25 గంభీరావుపేట మండల రిపోర్టర్**



గంభీరావుపేట మండలం హీర లాల్ తండాలో గత నాలుగు రోజుల క్రితం గుగ్లోత్ రాజేష్ వయసు 35 అతను ఆదివారం శు క్రవారం రోజున అమాయక ప్రజలను నమ్మిస్తూ ప్రజలకు తాయతులు నిమ్మకాయలు కడుతూ ఇతర ప్రదేశాల నుంచి చాలామంది ప్రజలు అతని దగ్గరికి వచ్చి తాయతులుకట్టించుకుంటున్నారని తెలిసి గురువారం రోజున సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి హీరోల తండా చేరుకొని అక్కడితండావాసులు మాయ మాటలు చేస్తున్నారు రాజేష్ ను కలిసిఇటువంటివి ఇంకోసారి జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఇక్కడ తండవాసులకు ఇటువంటి చేస్తే మీ ప్రాంతానికి చెడు పేరు వస్తుందని ఇటువంటి మళ్లీ జరగకుండా చూసుకోవాలని సర్పంచ్ కు సూచించారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని మూఢనమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విగాథం కలిగించవద్దని సూచించారు మూఢనమ్మకాలతో ఒకరు పై ఒకరు కక్ష పెంచుకోవద్దు ఏదైనా అనారోగ్యంగా ఉంటే హాస్పిటల్లో చూయించుకోవాలని ఈ రోజుల్లో ఆసుపత్రిలో ఆధునిక వైద్యం అందుబాటులో ఉందిఅని తెలిపారు ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని తెలిపారు

# మాజీ ప్రధాని ఆటల్ బిహారి వా జ్ పేయి 101 జయంతిని ఘనంగా నిర్వహించారు

**- బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25 గంభీరావుపేట మండలం**





భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట పట్టణ కేంద్రంలో అటల్ బిహారీ వాజ్ పేయిగారి 101 జయంతిని ఘనంగా నిర్వహించారు. చీకటి విడిపోయింది కమలం వికసిస్తుంది అని నాడు చాటి చెప్పి బిజెపిని విజయతీరాలకు చేర్చిన మార్గదర్శకులు మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్ పేయి హాఆర్థిక సంస్కరణలు, దౌత్యం: ప్రధానిగా ఆర్థిక సంస్కరణలు, దౌత్య సంబంధాలను మెరుగుపరిచినందుకు మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి గారి జయంతి సందర్భంగా నేడు సుపరిపాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వార్డు సభ్యులు దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు సర్వోత్తమ్ కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ రవీందర్ ఎల్లం రమేష్ దేవరాజు అనిల్ దేవేందర్ యాదవ్ నరేష్ నాయకులు పాల్గొన్నారు.

# చేర్యాల ఇండియా మిషన్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- దైవ సేవకులు ప్రభుదాస్**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**





చేర్యాల పట్టణం ఇండియా మిషన్ కాంపౌండ్ ఆవరణలో దైవ సేవకులు ప్రభుదాస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. దైవ సేవకులు ప్రభుదాసు మాట్లాడుతూ యేసు ప్రభువు చూపిన కరుణ, దయ మార్గము మానవాళికి ఆదర్శమన్నారు. సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరి యాలని, ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయము చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. దైవ సేవకులు ప్రభుదాసు మరియు సంఘ పెద్దలచేతుల మీదిగా క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగినది. ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బెన్నీ, ప్రకాష్, మీడియా మిత్రులు కర్రోళ్ల నవజీవన్, కర్రోళ్ల అన్నమ్మ, దానియేలు, ఆనంద్ పాల్, రాబర్ట్, సంఘ నాయకులు, స్త్రీలు,పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పోలీస్ స్టేషన్ లో క్రిస్మస్ వేడుకలు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



చేర్యాల పోలీస్ స్టేషన్లో ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా ఏ ఎస్ ఐ వి .నవీన్ కుమార్ మరియు దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ తో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగినది. ఏఎస్ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏసుప్రభు చూపిన కరుణ, దయ మార్గము మానవాళికి ఆదర్శమన్నారు. సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరి యాలని, ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయము చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తమ మతాన్ని ఆరాధిస్తూనే ఇతర మతాలను గౌరవించాలని ఏఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రోల్ల చరణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**క్రైస్తవ సోదర సోదరీమణులకు విశ్వాసులకు ఏసు క్రీస్తు ప్రభువు బిడ్డలందరికీ హృదయపూర్వక క్రిస్టమస్ శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను**



ఏసు క్రీస్తు ప్రభువు ఎంతో గొప్పవాడు ఈ ప్రపంచానికి ప్రేమ శాంతి సమాధానము త్యాగము పరిశుద్ధత చూపించిన వాడు నేర్పించిన వాడు ఈ లోకము పాపముతో నిండిన ఉండి పతనమై హీన స్థితిలో ఉన్నప్పుడు తండ్రి ఆజ్ఞ మేరకు ఈ లోకమునకు వచ్చి పశువుల పాకలో పేదవాడుగా జన్మించి ప్రజలందరికీ ప్రేమ శాంతి సమాధానము పరోపకారము త్యాగము పరిశుద్ధత మొదలైన గుణ లక్షణాలతో జీవించడమే ఉత్తమమైన మానవ జన్మని బోధలు చేసినాడు

ఒక సామాన్యుడిగా నిరాడంబరుడు గా పాపము లేనివాడిగా ఈ సమాజానికి మాదిరి కరమైన జీవన విధానాన్ని నేర్పించి నాడు పాస్టర్జోసఫ్ సియా రత్నాకర్ సంతోష్ సధాకర్ కర్ణాకర్ అనిల్ కుమార్ ప్రవీణ్ పాల్గొన్నారు

# పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**- టా.ప్ర జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ డిమాండ్**
**- కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల నిరాహార దీక్ష**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**
మార్చి 2024 నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇప్పటికీ పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించకపోవడం ఆగర్హనీయమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టా.ప్ర) కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పెన్షనర్లందరికీ బెనిఫిట్స్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కరీంనగర్ పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది.పెన్షనరీ లాభాలు అందక కోర్టులను ఆశ్రయించిన వారిలో కొందరికే ఫైరేవి ద్వారా నిధులు మంజూరు చేయడం వల్ల మిగిలిన పెన్షనర్లు తీవ్ర మనస్థాపానికి



గురవుతున్నారని జనార్దన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులే పెన్షనర్లను మానసిక క్షోభకు గురిచేసి, కొందరు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇది పెన్షనర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వ దమననీతి ప్రతిబింబమని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షనర్ల మనోవేదనను గుర్తించి, మానసికంగా, శారీరకంగా క ృంగిపోకుండా ఎలాంటి ఆలస్యం లేకుండా అందరికీ పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో టా.ప్ర ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో టా.ప్ర కరీంనగర్ జిల్లా శాఖ కోశాధికారి ఇరువంటి తిరుమలయ్య, నల్ల ప్రభాకర్ రెడ్డి, అరుకాల చంద్రమౌళి, తుమ్మ పోచ మల్లు, పుల్లెల మల్లయ్య తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# మరో అనాధ శవానికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్ .

**- ఆర్థిక సహకారం అందజేసిన మాద్రి ప్రిథ్వీరాజ్ గారు.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**
పటాన్‌చెరు మండలం, ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని మదర్ మేరీ వ ృద్ధాశ్రమంలో నివసిస్తున్న ఒక వ ృద్ధుడుకోవిడ్ సమయంలో తన భార్య, కూతురిని కోల్పోయి, "నాకు ఎవరూ లేరు" అంటూ ఆశ్రమంలో స్వఛరేదంగా చేరిన వ్యక్తి, కొంతకాలానికే పెరాలసిస్‌తో బాధపడుతూ అదే ఆశ్రమంలో చికిత్స పొందుతూ జీవించాడు. హఠాత్తుగా నిన్న రాత్రి ఆయన మ ృతి చెందగా, కుటుంబ సభ్యులు ఎవరూ లేని పరిస్థితిలో అంత్యక్రియల నిర్వహణకు సహాయం కోరుతూ ఆశ్రమ నిర్వాహకులు ఫౌండేషన్ ను సంప్రదించారు.



సమాజసేవలో ఎప్పుడూ ముందుండే ఫౌండేషన్ ఎంతోమంది అనాథులకు కుటుంబంగా నిలుస్తూఈ వ ృద్ధుడిని తమ కుటుంబ సభ్యుడిగా భావించి, ఫౌండేషన్ సహకారంతో గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది. మానవత్వమే మా మార్గం, చివరి ప్రయాణంలోనూ తోడుగా నిలవడమే మా సేవ. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ

# రిటైర్డ్ ఉద్యోగుల బాధను ప్రభుత్వం గమనించాలి

**- మానవీయ ద ృక్పథంతో ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి**
**- టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**
రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల పరిస్థితి రోజు రోజుకు దయనీయంగా మారుతోందని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు



ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.రిటైర్డ్ ఉద్యోగులు నిత్యం అభద్రతా భావంతో, ఏం జరుగుతుందోనన్న భయంతో జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఐనోడు కానోడు అడిగే వెటికార ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, తమ బాధను అర్థం చేసుకునే వారు లేక మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. చావాలా, బ్రతకాలా తెలియని స్థితిలో జీవఛవంలా కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యుల కళ్లలో నిత్యం కన్నీళ్లు తుడుచుకుంటూ జీవించాల్సిన దుస్థితి నెలకొందని ఖాద్రీ తెలిపారు. పిల్లల పెళ్లిళ్లు చేయలేని పరిస్థితి, మనవల లాలనపాలనలకు దూరమవడం, స్వంత ఇల్లు లేక నెలనెలా ఇంటి అద్దె కట్టలేక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారని వివరించారు.ఈరోజు సీనియర్లు ఎదుర్కొంటున్న సమస్యలు రేపు జూనియర్లకూ తప్పవని ప్రభుత్వం గ్రహించాలన్నారు. రోజు రోజుకు బాధితుల సంఖ్య పెరుగుతోందని, ఒకరోజు వీరి ఆవేదన ఉద్యమంగా మారే అవకాశాలను కొట్టిపారేయలేమని హెచ్చరించారు.ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి, తమ తండ్రి ఈ పరిస్థితిలో ఉంటే ఎలా స్పందిస్తారో ఊహించుకోవాలని ఖాద్రీ సూచించారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏదైనా ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించి, వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన సవినయంగా విజ్ఞప్తి చేశారు.

# క్రిస్మస్ కేకులను పంపిణీ చేసిన అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**
క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని అమీన్పూర్ మున్సిపల్ డివిజన్ పరిధిలోని చర్చిలకు మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి బుధవారం సాయంత్రం నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకులను పంపిణీ చేశారు. క్రైస్తవులందరూ ఆనందోత్సాహాలతో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పర్వదినాన్ని నిర్వహించుకోవాలని కోరారు. అందరికీ క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రకళ గోపాల్ , సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, చర్చిల పాస్టర్లు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో రిటైర్డ్ ఉద్యోగుల దుస్థితి దుర్భరం.

**- ప్రాణాలు పోతున్న పైకం అందించడంలో ప్రభుత్వం విఫలం.**
**- రిటైర్డ్ బెనిఫిట్స్ ని ఏక కాలంలో చెల్లించాలి.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**
జగిత్యాల ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి అత్యంత దుర్భరంగా మారిందని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024 ఏప్రిల్ నుండి రిటైర్డ్ అయినా ఉద్యోగుల బెనిఫిట్స్ బకాయిలను విడుదల చెయ్యాలని కోరుతూ స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టగా, ఈ దీక్ష కు వసంత సంఘీభావం తెలిపారు. అనంతరం వసంత మాట్లాడుతూ గత ఏడాది మార్చి తర్వాత రిటైర్డ్ అయిన ఉద్యోగుల పరిస్థితి దుఃఖపూరితంగా మారిందన్నారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో 14 వేల మంది ఉద్యోగులు పదవి విరమణ చేసిన వాళ్లకు రావాల్సిన గ్రట్యూటీ, కమ్యూటెడ్ పెన్షన్, ప్రావీడెంట్ ఫండ్, లీవ్ ఎన్కాష్ మెంట్ లాంటి ప్రజయోజనాలు అందక రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వసంత ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం కష్టపడి రిటైర్డ్ బెనిఫిట్స్ మీద ఆశలు పెట్టుకున్న ఉద్యోగులకు ప్రభుత్వ వైఖరి శాపంగా



మారిందని విమర్శించారు. ఆర్థిక వెసులుబాటు లేక మానసికంగా కుంగిపోయి, రోగాలపాలై, సరైన వైద్య సేవలు అందక గడిచిన 20 నెలల్లో సుమారు 35 మరణించారాని, ఈ రిటైర్డ్ ఉద్యోగుల మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలెనని ఆరోపించారు. అధికారంలోకి వచ్చేందుకు అడ్డు అదుపు లేని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం లో అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ప్రయోజనాలు అందించక కాలయాపన చెయ్యడం ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అసమర్థతకు నిదర్శనం అన్నారు. ఆరు నెలల్లో అమలు చే?

# మార్కండేయ యూత్ ముత్యంపేట నూతన కార్యవర్గం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**
మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో పద్మశాలి మార్కండేయ యూత్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా వేముల మణికంఠ ఉపాధ్యక్షులుగా భోగశివకుమార్ కోశాధికారి కొండ బత్తిని శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి ఎలిగేటి ఆదర్శ్ సహాయ కార్యదర్శి గుండేటి భగత్ ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు



# పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి ఉపసర్పంచ్ సహాయం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**
మల్యాల మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుడైన బట్టు ( నల్లాల )ధర్మయ్య వాళ్ళ సతీమణి ఇటీవల చనిపోగా మల్యాల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కట్కం వినయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక రైస్ బ్యాగు మరియు నెలకు సరిపడా కిరాణా



సామాను ఇవ్వడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో మల్యాల పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్ , నాలుగవ వార్డు సభ్యులు ఇట్టే రమణ, కోరేపు వెంకటేష్, తాటిపాముల జగదీశ్వర్, బట్టు విజయ్, సల్మాన్ ఖాన్, కుమ్మరి కుంట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మత్స్య సహకార సంఘం మేడారం వారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**- సిద్ధబోయిన సురేందర్ అధ్యక్షులు**
**- సిద్ధబోయిన నర్సింగరావు ప్రధాన కార్యదర్శి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**
శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర విస్తరణలో భాగంగా సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో గిరిజన నిరుద్యోగులు మరియు యువత స్వయం ఉపాధి కొరకు గిరిజన మత్స్య సహకార సంఘం లిమిటెడ్ (రిజిస్ట్రేషన్ నం.ఎం.ఎల్.జి -14) సభ్యులు ఈ సంవత్సరం లక్ష చేప పిల్లలను కొనుగోలు చేసి గుండ్ల మడుగు చెరువులో





పోయడం జరిగింది. గ్రామ సమీపంలోని గుండ్లమడుగు చెరువు (కొంగలమడుగు) లో గ్రామస్తులు చేపలను పెంచుతున్నారు.సమ్మక్క సారలమ్మ మహా జాతర విస్తరణలో భాగంగా గుండ్లమడుగు చెరువు కరకట్టను అధికారులు తెంపడం జరిగింది.మా సంఘమునకు, ఐటీ అధికారాలు మరియు అటవీ శాఖ అధికారులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే చెరువు కరకట్టను తెంపడం వల్ల చేప పిల్లలు చెరువు నుంచి బయటకు వెళ్లి పోయాయి.దీని వల్ల యువతకు ఉపాధికి నష్టం జరిగింది.యువతకు ఉపాధి నష్టం చేయడం సమంజసం కాదు.కనుక ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు లేనందున మా మత్స్య సహకార సంఘానికి నష్ట పరిహారం కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము .

# అన్న సాగర్ సర్పంచ్ మల్లీశ్వరి.. కాంగ్రెసులో చేరిక

**- మంత్రి దామోదర సమక్షంలో.. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న స్వతంత్ర సర్పంచ్ మల్లీశ్వరి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**
ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమర పోరు లో ఆందోల్ మండలం అన్నాసాగర్ గ్రామంలో పంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగిన సింగూరి మల్లీశ్వరి ఘనవిజయం సాధించారు. ఈ ఎన్నికల్లో



కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. ఈ నేపథ్యంలో భాగంగా సర్పంచ్ గా ఎన్నికైన సింగూరి మల్లీశ్వరి బుధవారం గ్రామ అభివ ృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాని సంగారెడ్డి లోని తన స్వగ ృహంలో నాయకులతో, గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి సర్పంచ్కి క ృతజ్ఞతలు తెలియజేస్తూ ఆమెను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివ ృద్ధి కోసం పాటుపడాలని ప్రజాసేవకు ముందుండాలని కేంద్ర ప్రభుత్వం నుండి పెండింగ్లో ఉన్న నిధులను సైతం నేరుగా సర్పంచ్ల ఖాతాలో పడేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని.. అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే అభివ ృద్ధి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా అందజేయడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.


# కేజీ టు పీజీ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల పంపి



**మేకార్తీ దినపత్రిక డిసెంబర్ 25 గంభీరావుపేట మండల రిపోర్టర్**
అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో కే జీ టూ పీజీ ప్రాంగణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టమ్, సైన్స్ పరికరాలు, విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆట అధ్యక్షులు చల్ల జయంత్, సతీష్ రామసహాయం రెడ్డి, రీజినల్ కో ఆర్డినేటర్ కోమటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, హెచ్ ఎం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, మా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మల్లుగారి నర్సాగౌడ్, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, ఎం ఈ ఓ గంగారామ్, నర్మాల సర్పంచ్ అర్చన, ఆట ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పైడిపల్లి మైసమ్మ ఆలయం కూల్చివేతకు వ్యతిరేకంగా నిరసన

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25



వరంగల్ జిల్లా పైడిపల్లి మైసమ్మ ఆలయం వద్ద బీజేపీ, హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఆలయ కూల్చివేతకు సంబంధించిన అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన వారు, హిందూ దేవాలయాల పరిరక్షణలో ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి, రావు పద్మ, అమరేందర్ రెడ్డి, కనుకుంట్ల రంజిత్ కుమార్‌తో పాటు హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్ నాయకులు మహానగర సంస్థ కమిషనర్‌కు ఫిర్యాదు అందజేశారు. ఆలయ కూల్చివేతను వెంటనే నిలిపివేయాలని, దేవాలయానికి పూర్తి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. హిందూ మనోభావాలను కించపరిచే చర్యలను సహించబోమని నిరసనకారులు హెచ్చరించారు. సమస్యపై తక్షణమే స్పందించి న్యాయం చేయాలని అధికారులను కోరారు.

# నెల రోజుల్లో పంచాయతీలకు నిధులు ఇవ్వాలి

**– లేకుంటే హైదరాబాద్ నడిబొడ్డున ప్రజాప్రతినిధులతో పరేడ్ చేస్తా కేంద్ర మంత్రి బండి సంజయ్.**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25



రాబోయే నెల రోజుల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ సాకుతో నిధుల విడుదలలో జాప్యం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. నిధులు మంజూరు చేయకపోతే రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి హైదరాబాద్ నడిబొడ్డున పరేడ్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు.పంచాయతీలకు నిధులు విడుదల చేసిన తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల పేరుతో తప్పించుకోవాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచేలా పోరాటాలు చేస్తామని అల్టిమేటం ఇచ్చారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మద్దతుతో గెలిచిన గ్రామాలను అన్ని విధాలా అభివ ృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని బండి సంజయ్ ప్రకటించారు. ఆయా గ్రామాల్లో ప్రతి ఒక్కటిలో ఒక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మెడికల్ ఎక్విప్‌మెంట్లు అందించడం తన తొలి ప్రాధాన్యత అని తెలిపారు. విద్య, వైద్యం తన మొదటి అజెండా అని స్పష్టం చేశారు.కరీంనగర్‌లోని రేకుర్తి శుభం గార్డెన్స్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, కరీంనగర్ ఇన్‌చార్జి డాక్టర్ మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగిడి క ృషా?రెడ్డి, రెడ్డబోయిన గోపి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మద్దతుతో గెలిచిన 108 మంది సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను బండి సంజయ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సర్పంచ్ పదవి కాదని, ప్రజలు అప్పగించిన బాధ్యత అని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు కష్టమొస్తే ఆదుకునే తండ్రి పాత్ర సర్పంచులదేనని అన్నారు. బాసిజానికి పాల్పడితే ప్రజల్లో వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. అడ్డగోలు హామీలు ఇస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని స్పష్టం చేశారు.గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు నయాపైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. కేంద్రం ఇచ్చే నిధులతోనే గ్రామాల్లో అభివ ృద్ధి జరుగుతోందని అన్నారు. పార్టీ గుర్తుతో పంచాయతీ ఎన్నికలు జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చేది కాదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.బీజేపీ సర్పంచులు గెలిచిన గ్రామాల్లో అభివ ృద్ధికి ఎంపీ లాడ్స్‌తో పాటు సీఎస్సార్ నిధులు తీసుకొస్తామని తెలిపారు. త్వరలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సర్పంచుల ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్, వేములవాడ, హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య పరికరాలు అందించినట్లు గుర్తు చేశారు. ఇకపై బీజేపీ సర్పంచులు ఉన్న గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి స్పష్టమైన డెడ్‌లైన్ ఇస్తున్నానని, నెల రోజుల్లో పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని బండి సంజయ్ హెచ్చరించారు. ఈ పోరాటంలో బీజేపీతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు కూడా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.గెలిచినవారితో పాటు పార్టీ కోసం పోటీ చేసి ఓడిపోయిన నాయకుల క ృషిని కూడా ఆయన ప్రశంసించారు. గెలుపు తరువాత సర్పంచుల ప్రవర్తనలో మార్పు రాకూడదని, చిరునవ్వుతో ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని కోరారు.

# మ ృతుల కుటుంబాలను పరామర్శించిన పగడాల

**– బీజేపీ రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళీ ప్రసాద్ రావు**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25

పరకాల నియోజకవర్గం దామెర మండల కేంద్రం తాటికొండ సోమయ్య,వంగ లచ్చుమ్మ,లాదెల్ల గ్రామానికి చెందిన మాడుగుల వెంకటమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసే ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, దామెర మండలం అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, శక్తి కేంద్ర ఇన్చార్జి ఎక్కలదేవి రమేష్, బూత్ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్, అన్నబోయిన రోహిత్,మండల నాయకులు బిల్లా రమణారెడ్డి, మాదాసి చిరంజీవి, రామంచి చిరంజీవి, మేడబోయిన సాంబరాజు, నూకల రాజయ్య, గూడూరు రాజయ్య, నీరేటి రాజేందర్, పెంట ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నారాయణ ఈ – టెక్నో స్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25



ఎన్టీఆర్ జిల్ల నందిగామ పట్టణం రైతుపేట లో గల నారాయణ ఈ – టెక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ కుమారస్వామి వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి విద్యార్థిని విద్యార్థులు క్రిస్మస్ ట్రీ ని ఏర్పాటు చేసి మేరి క్రిస్మస్ అంటూ పాటలు పాడారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అంటే ప్రేమ కరుణ దయ మానవత్వానికి ప్రతీక అని చెప్పారు మతసామరస్యానికి భిన్నత్వంలో ఏకత్వానికి సమైఖ్యతకు ప్రతీకగా భారతదేశంతో పాటు గా ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకుంటారని ప్రిన్సిపాల్ కుమారస్వామి అన్నారు ఈ కార్యక్రమం లో చిన్నారి విద్యార్థిని విద్యార్థులు క్లస్టర్ ప్రిన్సిపల్ శివ రామక ృష? ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఈ – ఛామ్స్ కో – ఆర్డినేటర్ రోజ ఈ – కిడ్స్ కో – ఆర్డినేటర్ హెప్సీబా ఈ – ఛాన్స్ వైస్ – ప్రిన్సిపల్ సాయి శ్రీ ఈ – కిడ్స్ వైస్ – ప్రిన్సిపల్ హారిక ఏ.ఓ. మహేష్ తదితరులు పాల్గొన్నారు

# సెయింట్ జోసెఫ్స్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25




చుంచుపల్లి : చుంచుపల్లి మండలంలోని దన్ బాద్ పంచాయతిలో సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడింది ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రెవ్ ఫాదర్ బొల్లి కొండ జయరాజు ,ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జెరోమియాస్ బ్రదర్ దయాబాన్ విచ్చేశారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులచే సాంస్క ృతిక కార్యక్రమాలు జరిగాయి.6 టు 10త్ తరగతులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగాబహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జెరోమియాస్ బ్రదర్ దయాబాన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రెవిన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా రియాజుద్దీన్ ఎన్నిక శుభాకాంక్షలు వెల్లువ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25



రెవిన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మన గీసుగొండ మండలం తహసీల్దార్ రియాజుద్దీన్ ఎన్నిక కావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గీసుగొండ నూతన సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్, రేషన్ డీలర్ మండల కార్యదర్శి పొగాకు కుమారస్వామి కలిసి రియాజుద్దీన్ కి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. రెవిన్యూ శాఖలో విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణతో గుర్తింపు పొందిన రియాజుద్దీన్ రాష్ట్ర స్థాయి పదవికి ఎన్నిక కావడం గీసుగొండ మండలానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ బాధ్యతలో కూడా ఉద్యోగుల సంక్షేమం, శాఖాభివ ృద్ధి కోసం క ృషి చేయాలని ఆకాంక్షించారు.

# గీసుగొండ లక్ష్మీనరసింహస్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25

గీసుగొండ మండల కేంద్రంలోని ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి జాతరను ఘనంగా నిర్వహించేందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతరను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ అభివ ృద్ధితో పాటు జాతర నిర్వహణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఎనుగుల సాంబా రెడ్డి, గీసుగొండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ చాడ సంజీవ రెడ్డి, చాడ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జాతర సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కమిటీ క ృషి చేస్తుందని నేతలు తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి జాతర గీసుగొండ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిందని, పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.



# సైకిల్ వాకర్స్ అసోసియేషన్‌కు అంతర్జాతీయ అవార్డు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25




పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సైకిల్ వాకర్స్ అసోసియేషన్ వరంగల్ (వాకర్ జిల్లా 303) ప్రతిష్టా‘త్మక అంతర్జాతీయ అవార్డును దక్కించుకుంది. 2025 డిసెంబర్ 20, 21 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహించిన వాకర్స్ ఇంటర్నేషనల్ 34వ కన్వెన్షన్‌కు దేశ నలుమూలల నుంచి వాకర్స్ అసోసియేషన్లు హాజరయ్యాయి. ఈ కన్వెన్షన్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 2025 సంవత్సరానికి ఉత్తమ క్లబ్‌గా సైకిల్ వాకర్స్ అసోసియేషన్ %--% వరంగల్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జరిగిన అవార్డుల ప్రదాన కార్యక్రమంలో, అంతర్జాతీయ పూర్వ అధ్యక్షుల సమక్షంలో అంతర్జాతీయ అధ్యక్షురాలు వాకర్ ప్రభావతి చేతుల మీదుగా అసోసియేషన్ అధ్యక్షులు జంగా గోపాల్ రెడ్డి మెమెంటోను స్వీకరించారు. అలాగే ఉత్తమ సేవా క్లబ్‌గా గుర్తించి రూ.10,000/– నగదు అవార్డు (పది వేల రూపాయలు)ను కూడా అందజేశారు. ఈ అవార్డు తమ సేవలకు లభించిన గౌరవమని అధ్యక్షులు జంగా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యంపై మరింత ద ృష్టి సారిస్తూ రెట్టింపు ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బిజెపి సైద మీడియా సమావేశం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25




ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి మీకు లేదు జడ శ్రావణ్ కుమార్ పై మండిపడ్డ బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు బిజెపి సైద తన కేసు విషయమై తన దగ్గర 36,000 రూ. నగదు తీసుకొని నెల తరబడి తిప్పుకొని తనకు న్యాయం చేయలేదని లాయర్ జడ శ్రావణ్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి సైద ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామ పట్టణం లో గల బిజెపి పార్టీ జిల్లా కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ మాజీ ఉపాధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు బిజెపి సైద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు లాయర్ జడ శ్రావణ్ కుమార్ పై ఫైర్ అయిన రాష్ట్ర బిజెపి నాయకులు బిజెపి సైద ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి మీకు లేదని మీ స్థాయి తెలుసుకొని మాట్లాడాలని జడ శ్రావణ్ కుమార్ పై విరుచుకుపడ్డ బిజెపి సైద తాను సత్య హరిశ్చంద్రు డి లాగా మాట్లాడుతున్నాడని తన స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికిన బిజెపి సైద గురువింద గింజ కింద నలుపు చూసుకోదు అన్న సామెత లాగా ఎవరి మీద అయినా ఆరోపణలు చేసే ముందు మీరు భాష సరిచేసుకొని మాట్లాడాలని లాయర్ జడ శ్రావణ్ కుమార్ కు హితవు పలికిన రాష్ట్ర బిజెపి నాయకులు బిజెపి సైద తన కేసు విషయమై తన దగ్గర 36,000 రూపాయల నగదు తీసుకొని నెలల తరబడి తిప్పుకొని తనకు న్యాయం చేయలేదని లాయర్ జడ శ్రావణ్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి. సైద తన కేసు విషయమై తనకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన మైనారిటీ రాష్ట్ర నాయకులు బిజెపి సైదా

# రామగుండం అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కృషి

**- ప్రజాదరణ చూసి ఓర్వలేక వ్యక్తిగత దూషణలు**
**- సుతారి లక్ష్మన్,మంథేన వెంకటేష్**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25

రామగుండం నియోజకవర్గ సమగ్ర అభివ ృద్ధే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నిరంతరంగా క ృషి చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ తెలిపారు.అత్యధిక మెజారిటీతో ప్రజాభిమానంతో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతూ రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ రోజురోజుకు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నారని వారు పేర్కొన్నారు. నగరం సుందరంగా, సౌకర్యవంతంగా మారాలన్న దూరద ృష్టితో పాటు వ్యాపారాభివ ృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా ఆయన క ృషి చేస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో ఎమ్మెల్యేకు పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక కొంతమంది ప్రతిపక్ష నాయకులు విచక్షణ కోల్పోయి వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య వాదులను నివ్వెరపరుస్తోందని విమర్శించారు. ఎమ్మెల్యే హోదాను మరిచి ఏకవచనంతో సంబోధించడం, అగౌరవపరిచే విధంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ విధానాలపై అభ్యంతరాలు ఉంటే ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలపాల్సిన హక్కు ఉన్నప్పటికీ, దురుద్దేశంతో వ్యక్తిగత విమర్శలు చేస్తే చేసిన వారే ప్రజల్లో అభాసుపాలవుతారని హెచ్చరించారు.రామగుండం అభివ ృద్ధి కోసం ఎమ్మెల్యే తన పలుకుబడిని వినియోగించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమలు%--%శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కోట్లాది రూపాయల నిధులు సాధించి అభివ ృద్ధి పనులు చేపడుతున్నారని



తెలిపారు.జరుగుతున్న అభివ ృద్ధిని గుర్తించకుండా అసహనంతో విమర్శలు చేయడం తగదని ప్రతిపక్ష నేతలకు సూచించారు.ప్రజాభిమానంతో గెలిచిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఎవరికి నష్టం కలగకుండా అందరి సంక్షేమం కోసం పని చేస్తున్న నాయకుడని, అధికారంలో లేకున్నా గతంలోనూ ప్రజల బాగోగుల కోసం సుదీరకాలం పనిచేశారని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత దూషణలు మానుకొని ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని హితవు పలికారు.

# సజ్జపూర్ గ్రామంలో దళితుడి ఇంటిపై దాడి

**-ఎస్సీ/ఎస్టీ కమిషన్ స్వయంగా విచారణ**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25



సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం సజ్జపూర్ గ్రామంలో దళితుడి ఇంటిని కూలగొట్టిన దారుణ ఘటనపై రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్వయంగా గ్రామాన్ని సందర్శించి, విచారణ నిర్వహించారు.

చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ...దళితుడి పై జరిగిన దాడి చీకటి రోజుగా జరిగిన దురద ృష్టకరమైన సంఘటన గా అభివరి?ంచారు దళితుడు ఓటు వేయకపోవడం కారణంగా ఈ దాడి జరిగిందనీ స్పష్టం చేశారు. ఇది కేవలం అగ్రవరాల దాడి మాత్రమే కాక, సామాజిక వివక్షకు స్పష్టమైన సాక్ష్యం అని ఆయన అన్నారు.దళితుడి పై దాడికి పాల్పడిన ఆరుమంది పై ఎస్సీ/ఎస్టీ కేసులు, అలాగే హత్యకు ప్రయత్న కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీకి సూచించారు. సంబంధిత సెక్రటరీని సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించారు.దళితుడు బేగరి రాములు పై దాడి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాములు కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు కట్టించి, నష్టపరిహారం చెల్లించి, వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలు ఇవ్వాలి

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25




కొత్తగూడెం : తెలంగాణ లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలు ఇవ్వాలని కోరుతూ సిఐఎల్ (కోల్ ఇండియా లిమిటెడ్)కలకత్తాలో వినతిపత్రం ఇచ్చిన ఐఎఫ్టియు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తెలంగాణలో పని చేస్తున్న 35,000 మంది కార్మికులకు కూడా హెచ్పిసి వేతనాలు ఇవ్వాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్ సి సి డబ్ల్యూ యు) ఆధ్వర్యంలో కలకత్తా సిఐఎల్ ఆఫీస్ నందు వినతిపత్రం సమర్పించడం జరిగింది.అనంతరం కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ వెంకన్న గోదావరి లయ బొగ్గు గాని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్యలు మాట్లాడుతూ తెలంగాణ సింగరేణిలో సిఐఎల్ ఇచ్చిన జీవోలను వేతనాలను సర్కిలర్ ని అమలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం తెలంగాణ సింగరేణిలోని కాంటాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలను ఎందుకు అమలు చేయడం లేదో కార్మికులకు చెప్పాలని వారు అన్నారు.2012 అక్టోబర్లో జరిగిన జె బి సి సి ఐ సమావేశంలో తీర్మానం చేసిన ఇప్పటివరకు సింగరేణి లో జే బి సీసీఐ వేతనాలు అమలు కావడం లేదని కనీసం సిఐఎల్ కూడా వాటి గురించి పట్టించుకోవడంలేదని తక్షణమే దీనిపై ద ృష్టి సారించి పెరిగిన ధరలకు అనుగుణంగా తమ జీవితాలను కోల్పోతున్న కార్మిక వర్గం కోసం తెలంగాణలో ప్రత్యేకంగా సింగరేణి విభాగం పై ద ృష్టి సారిస్తారని వారన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ సీనియర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందం,జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర నాయకులు ఈ నరేష్,ఎస్సి సి డబ్ల్యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు యన్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎ. ఐ.సి. సి సెక్రటరీ విశ్వనాధ్ ను సత్కరించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఎ. ఐ.సి. సి సెక్రటరీ, మాజీ పార్లమెంట్ సభ్యులు విశ్వనాధ్ కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సందర్భంగా లిరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం క్లబ్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్నఅధ్యక్షతన, జిల్లా స్థాయి విస్త ృత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వనాధ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశం అనంతరం కొత్వాల తో పాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువాతో బొకే తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎం ఎల్ ఏ లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, వై. వెంకటేశ్వరరావు (వై వీ ) తదితరులు పాల్గొన్నారు.

# పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత నట్టల మందు పంపిణీ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25

జోగిపేట పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత నట్టల మందులు పంపిణీ చేసి వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జోగిపేట ఇంచార్జ్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ హనీషా మరియు అసిస్టెంట్ రవి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంఘం సెక్రెటరీ కడల రాములు గొర్రెల కాపరి దుర్గయ్య రాములు అజయ్ ఇంకా కొంతమంది రైతులు గొర్రె కాపరులు పాల్గొన్నారు



# రాజు వెడ్స్ రాంబాయి సినీ నటుడు కనకం వెంకట్ కు ఘన సన్మానం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25

ఇటీవల విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో నటించిన కనకం వెంకట్ ను బుధవారం అయ్యప్ప స్వామి సన్నిధిలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందరరేగా గురుస్వామి జయేందర్ మాట్లాడుతూ కనకం వెంకట్ ఈ ప్రాంతంలో పెద్ద%శీ%పల్లి గ్రామంలో జీవనం కొనసాగిస్తూ సినీ రంగంపై ఇష్టంతో షార్ట్ ఫిలిమ్స్ తో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి నేడు వెండితెర వరకు ఎదగడం గర్వకారణం అని అన్నారు. నేటి వరకు సుమారు 19 సినిమాలలో నటిస్తూ తనదైన శైలిలో సత్తా చాటుకున్నారు. కుబేర, స్కైలాబ్, ఇంటింటి రామాయణం, పొట్టేలు, పిట్ట కథల, మోతే వారి లవ్ స్టోరీ, ఇలాంటి అనేక సినిమాలలో ప్రధాన భూమిక పోషించి ప్రేక్షకుల మనసును దోచుకున్నారని అభివరి?ంచారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట హీరో షోరూం అధినేత రాజేంద్రప్రసాద్, జయ భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రతాపరెడ్డి, పబ్బు శ్రీనివాస్, సామాజికవేత్త డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) తదితరులు పాల్గొన్నారు.



# అనంతరం గ్రామానికి చెందిన కొంగర సుబ్బారావు కుటుంబానికి తోటి మిత్రుల ఆర్థిక సాయం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25



గీసుకొండ మండలం అనంతరం గ్రామానికి చెందిన కొంగర సుబ్బారావు ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న 1988%--%89 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన ఆయన తోటి మిత్రులు తీవ్ర దిగ్రారేతికి గురయ్యారు. స్నేహబంధాన్ని చాటుకుంటూ మిత్రులంతా కలిసి మ ృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందరరేగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.10,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్ట సమయంలో తమ వెంట నిలిచిన మిత్రుల సహకారానికి కుటుంబ సభ్యులు క ృతజ్ఞతలు తెలిపారు. స్నేహం, మానవత్వం విలువలను ప్రతిబింబించే ఈ చర్య గ్రామంలో ప్రశంసలు పొందుతోంది.

# జనతా ఫౌండేషన్ సహకారంతో వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25

పాల్వంచ మండలం బంగారు జాల గ్రామంలో జనతా ఫౌండేషన్ సహకారంతో వ ృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు చేయూత కార్యక్రమం..జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు శ్రీ బేర శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ ముఖ్య అతిథులుగా పాల్గొన్న జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్..బంగారు జాలు గ్రామంలో వ ృదాలు ,వికలాంగులు తీవ్రమైన చలికాలంలో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి చలించి వారికి ఆసరాగా నిలిచిన జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర శ్రీ లక్ష్మీ, జనతా ఫౌండేషన్ ద్వారా తనకున్నంతలో అనేక సేవా కార్యక్రమాలు ప్రభుత్వం పాఠశాల విద్యార్థినిలకు అంతరించి పోతున్న సంస్క ృతి సంప్రదాయా కోలాటం న ృత్యము,ఉచిత శిక్షణ ,విద్య, వైద్యానికి ఇబ్బందులు పడుతున్న కష్టకాలంలో తనకున్నంతలో స్పందిస్తూ సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యతతో పేదవారిపట్ల మానవత వ్యక్తిత్వంతో సహాయపడాలని లక్ష్యంతో ముందడుగు వేస్తు సమాజ సేవ చేస్తున్నటువంటి జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర శ్రీ లక్ష్మీ, ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనసూర్తిగా కోరుకుంటూ ఈ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జనత ఫౌండేషన్ సభ్యులు నజియా , లావణ్య , మల్లేష్, శెట్టిపల్లి సర్పంచ్ కొర్స వీరబాబు , సోడే మధు, బంగారు జాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఓటు వేయలేదని దళితుల ఇళ్ళు కూల్చి వేయడం దుర్మార్గం

**78 ఏళ్ళ లో కూడ దళితులకు స్వేఛ లేదా నిందితులను అరెస్టు చేయండి.**
**జిల్లా ఎస్పీ ని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25


ఓటు వేయలేదనే కక్ష్య తో దళితుల ఇళ్ళు కూల్చివేయడం దుర్మార్గమని అ మానవీయమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య అన్నారు. సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం సజ్జాపూర్ లో ఓటు వేయలేదని దళితుల ఇళ్ళు కూల్చివేసిన సంఘటన ను చైర్మన్ పరిశీలించి బాధితులను పరామర్శించి బహిరంగ విచారణ నిర్వహించారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ముందు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కలెక్టర్ ఆఫీస్ ముందు రా దళిత వర్గం మొత్తం ధర్నా చేపడతామని ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ భక్తి వెంకటయ్య తెలిపారు.



# పైడిపల్లి మైసమ్మ ఆలయం కూల్చివేతకు వ్యతిరేకంగా నిరసన

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25

వరంగల్ జిల్లా పైడిపల్లి మైసమ్మ ఆలయం వద్ద బీజేపీ, హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్ శ్రేణులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఆలయ కూల్చివేతకు సంబంధించిన అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన వారు, హిందూ దేవాలయాల పరిరక్షణలో ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ సందరరేగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి, రావు పద్మ, అమరేందర్ రెడ్డి, కనుకుంట్ల రంజిత్ కుమార్‌తో పాటు హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్ నాయకులు మహానగర సంస్థ కమిషనర్‌కు ఫిర్యాదు అందజేశారు. ఆలయ కూల్చివేతను వెంటనే నిలిపివేయాలని, దేవాలయానికి పూర్తి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. హిందూ మనోభావాలను కించపరిచే చర్యలను సహించబోమని నిరసనకారులు హెచ్చరించారు. సమస్యపై తక్షణమే స్పందించి న్యాయం చేయాలని అధికారులను కోరారు.



# రాంహన్మాన్ నగర్ సర్పంచ్ ను సన్మానించిన కేంద్ర మంత్రి

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**



స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తిమ్మాపూర్ మండలం లోని రాంహన్మాన్ నగర్ సర్పంచ్ గా గెలిచిన బీజేపీ కార్యకర్త పిస్క సౌజన్య-క ృష?కిషోర్ లను కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ శాలువాతో సన్మానించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు బుధవారం సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య, ఉప సర్పంచ్ అందె శేఖర్,వార్డు సభ్యులు మెండె రాధ, గుంటుక లత, ఉప్పులేటి ప్రవీణ్, కర?కంటి శ్రీనివాస చారి,పోరండ్లకు చెందిన నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య, బాలయ్య పల్లి వార్డు సభ్యులు జాడి రాజు,వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజి, లకు సన్మానం చేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు.కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివ ృద్ధి జరుగుతుందని ధైర్యం గా ప్రజలకు సేవ లు చేయాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాడి క ృషా?రెడ్డి ని కలిసి క ృతజ్ఞతలు తెలిపారు.మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,వేల్పుల రవీందర్ యాదవ్,తక్కిటి దేవేందర్ రెడ్డి, ఉప్పులేటి జీవన్,గుంటుక రాజ్ కుమార్,మారం శివ,వెంకటేష్, తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పశు నట్టల నివారణ మందులు పంపిణీ

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**



వాంకిడి మండల కేంద్రంలోని ఖమన గ్రామపంచాయతీలో పశువైద్య మరియు పశుసంవర్థక శాఖ వారి ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం ఈ కార్యక్రమంలో ఖమన గ్రామ సర్పంచ్ సునీత , ఉప సర్పంచ్ లోబడే లహుకుమార్ మరియు మండల పశువైద్య సిబ్బంది గణపతి , రాజు , నరేష్ , వినోద్ , శ్రీకాంత్ మరియు గ్రామస్తులు ప్రవీణ్ , నానేష్ , శంకర్ , రాహుల్ , గోపాల్ , రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# "అంజన్న స్వామి భూములకు మా బీఆర్ఎస్ రక్షణ కవచం" మాజీ ఎమ్మెల్యే

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు గుట్టపై అటవీ శాఖ అధికారులు హద్దులు నిర?యించిన నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బుధవారం ఆలయాన్ని సందర్శించారు. ఆయన సీతారామ చంద్రస్వామి ఆలయం, బేతాళ స్వామి ఆలయాలను పరిశీలించిన అనంతరం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకొని మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ, "అంజన్న ఆలయ భూముల జోలికి వస్తే భక్తుల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. కొండా సురేఖ రెండు శాఖలకు మంత్రిగా ఉన్నందున కొండగట్టు వచ్చి వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు. భూములను పరిరక్షించుకునేందుకు భక్తులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.



# నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు: దాస్యం వినయ్ భాస్కర్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగా హాజరై కేక్ కటింగ్‌లో పాల్గొన్నారు. పాస్టర్ రెవరెండ్ కే. మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, ఓరుగల్లు నగర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని మతాలు, అన్ని కులాలు, అన్ని పండుగలను ప్రభుత్వం అధికారికంగా గౌరవంగా, ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు కానుకలు అందించిన ఘనత బీఆర్ఎస్ మరియు కేసీఆర్‌దేనని అన్నారు. ఏసు క్రీస్తు బోధనలు, ఆయన జీవన విధానం సమాజానికి ఆదర్శమని, విలువలతో కూడిన జీవితానికి ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు సోదా కిరణ్, చెన్నం మధు, సంకు నర్సింగరావు, నాయకులు పులి రజినీకాంత్, నార్లగిరి రమేష్, బోడ దశరథం, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, గబ్బెట శ్రీనివాస్, నయీమొద్దీన్, కంజర్ల మనోజ్, బైరపాక ప్రశాంత్, సౌరం రఘు, రాజశేఖర్, హరినాథ్, బరిగెల వినయ్, మాచర్ల ప్రభాకర్, శ్రీకాంత్ చారి, గంద్రకోట రాకేష్ యాదవ్, స ృజన్, రామ్మూర్తి, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో ఘనంగా గద్దెల పండుగ,,,!!

**– పగిడిద్దరాజు, గోవిందరాజు,, గద్దెలపై పూజారులు పూజలు,**

**– పూజారుల సంఘం అద్యక్షుడు జగ్గరావు అద్వర్యంలో నిర్వహన,,**

**– దూప,దీపనైవేద్యం,పూజారుల మొక్కులు,,**

**– పగిడిద్దరాజుకు పూనుగొండ్ల పెనకవంశస్తులు,,గోవిందరాజు కు కొండాయి కాకవంశస్తులు,,**

**– డోలివాయిద్యాలతో సమ్మక్క గుడినుంచి,పూజాసామాగ్రితో గద్దెలకు చేరెను,,**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**

కోట్లాదిమంది భక్తుల కోరిన కోర్కెలు తీర్చే మేడారం (దేవతల )గద్దెల పండుగ బుధవారం ఘనంగా నిర్వహించారు,మొదటగా సమ్మక్క గుడిలో పూజలు మొక్కుబడులు చేశారు అనంతరం గద్దెలవద్దకు చేరుకున్నారు గ్రామంలోని జనం లేవక ముందే పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలపై దేవుళ్ల ప్రతిమెలను ప్రతిష్టచేశారు, ఉదయం 8 గంటలకు గోవిందరాజు గద్దెపై పూజారులు ప్రతిమెను ప్రతిష్టించారు, 10 గంటలకు పగిడిద్దరాజు పూజారులు పూనుగొండ్ల వాల్లు పెనకవంశస్తులు ప్రతిమలను నిలిపారు ప్రత్యేకపూజలు చేసి యాటనుమొక్కారు, కనులపండుగ్గా గద్దెలపై పూజలుచేసి ప్రారంభించారు,

**ఓ వైపున పూజలు,,,మరొవై పున భక్తులు,,!!**

మేడారంలో గద్దెలపండుగ జరుగుతుంది మరొకవైపున భక్తులు వేలాదిగా తరలివచ్చారు ఈక్రమంలో గద్దెల ప్రాంతం అంతాభక్తుల రద్దీతో కిటకిటలాడింది, పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలుచేపట్టారు, గబ్బెలచుట్టు పోలీసుల వలయం ఏర్పాటుచేశారు,పస్రా సి ఐ దయాకర్ ,అద్వర్యంలో తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ,పోలీసులె మొహరించారు, పగిడిద్దరాజు పూజారులు పూనుగొండ్లవాల్లు 15 మంది,గోవిందరాజు పూజారులు 11 మంది కొండాయినుంచి కాకవంశస్తులు, కన్నెపెల్లినుంచి సారలమ్మ పూజారులు కాకసారయ్య అద్వర్యంలో, సమ్మక్కపూజారులు గద్దెలప్రాంగణంలో పూజాకార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు,



**గద్దెల ప్రారంభంతో మొదటి ఘట్టం,,!!**

మేడారంలో కొత్తగా నిర్మించిన గద్దెల ప్రారంభం కావడంతో మొదటిఘట్టం జరిగింది, 20 రోజుల ముందుగా మండెమెలిగె పండుగను సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు ఇదేవిధంగా నిర్వహిస్తారు, ఆరోజు ఊరంతా పండుగ జరిగినట్లుగా ఉంటుంది, గద్దెలను ప్రారంభం రోజంతా పూజారులు,, అయిదుగురు ముత్తైదువలు ఉపవాసం ఉన్నారు, ఊరు ఊరంతా కదిలివచ్చి దేవతలకు మొక్కులు సమర్పించుకున్నారు మేడారం, కొత్తగూడెం మండలం పూనుగొండ్ల, కొండాయి గ్రామాల నుంచి పెద్ద ఎత్తునగిరిజనులు పెద్దలు తరలివచ్చారు

**గద్దెలప్రతిష్టకు హాజరైన సీతక్క,,!!**

మేడారాన్ని బుధవారం మంత్రిసీతక్క సందర్శించారు పూజారులు నిర్వహించె గద్దెల పండుగకు హాజరయ్యారు, గద్దెలపండుగను గీరిజనపూజారులు అంగరంగవైభవంగా కనులపండుగ వలెనిర్వహించారు, సీతక్కమొక్కులు సశర్పించారు,

# బాంసెఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**– హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**

బహుజన సమాజ సంఘ పరివర్తన, సామాజికన్యాయం, బహుజన రాజ్యాధికారం విరామం ఎరుగని పోరాటం చేస్తున్న బాంసెఫ్ (బ్యాక్వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్), రాష్ట్రీయ మూలనివాసి సంఘ్ ల 42వ జాతీయ మహాసభలకు న్యాయవాదులు, బహుజన సమాజం పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కేంద్రం అమరవీరుల స్థూపం వద్ద బుధవారం ఒడిస్సా రాష్ట్రం కటక్ నగరం, బారబతి



స్టేడియం వద్ద ఈ నెల 26 నుండి మూడు రోజుల పాటు జరుగు బాంసెఫ్, మూలనివాసి సంఘ్, భారత్ ముక్తి మోర్చా, జాతీయ ఒబిసి మోర్చా 42వ జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ ఐ ఎల్ పి ఎ మాత ృ సంస్థ అయిన బాంసెఫ్ వెనుకబడిన తరగతుల కులాల జనగణనతో పాటు దేశంలో మెజార్టీ సమాజమైన బహుజన సమాజం ఎదుర్కుంటున్న పలు సమస్యలపై జాతీయ మహాసభలో చర్చించుతుందని ఆయన అన్నారు. ఒక్కటిగా కలిసి నడిచే బహుజన సమాజాన్ని చీల్చే కుట్రలపై, జనాభా దామాషాపై రిజర్వేషన్లు కల్పించడం, సంచార జాతులను గుర్తించాలని, ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ పరం చేసి బహుజన వర్గాల ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కొల్లగొట్టడం లాంటి పలు సామాజిక అంశాలపై ప్రజలను చైతన్యం చేసి బహుజన సమాజాన్ని స్వతంత్ర రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడమే బాంసెఫ్ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ వరంగల్ జిల్లా అధ్యక్షులు విలాసాగరం సురేందర్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పంచగిరి బిక్షపతి, రాష్ట్ర కమిటి సభ్యులు ఎగ్గడి సుందర్ రామ్, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, బి.సి ఇంటలెక్టువల్ ఫోరం వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కొంగ వీరాస్వామి, న్యాయవాదులు క ృష?స్వామి, ఇజ్జగిరి సురేష్, గంధం శివ, జి ఆర్ శ్రీనివాస్, జ్యోతి, గంపా వినోద్, వివిధ సంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, జల్లెల క ృష?మూర్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

# గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా మ్యూజియం

**– గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు పిల్లలు నేర్చుకోవాలి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**

భద్రాచలం :నేటి తరం బాల బాలికలకు చదువుతోపాటు విజ్ఞానాన్ని వినోదాన్ని పంచడానికి తాతల కాలంలో ఆచరించిన గిరిజన సంస్క ృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పాతకాలపు వస్తువులను గిరిజన మ్యూజియంలో పొందుపరచడంతో విద్యార్థినీ విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండడంతో పాటు పాతకాలపు గిరిజనుల సంస్క ృతి తెలుసుకునే అవకాశం ఉంటుందని పాల్వంచ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల భద్రాచలం కోమల హై స్కూల్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ బి ఝాన్సీ రాణి, పలివెల రవికుమార్





అన్నారు.బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను భద్రాచలంలోని కోమల హైస్కూల్, పాల్వంచలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల బాల బాలికలు 550 మంది 12 మంది ఉపాధ్యాయునీలు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించి చిన్నపిల్లలు సరదాగా మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీడాస్థలంలో ఆటలు ఆడుకున్న అనంతరం ప్రిన్సిపాల్లు మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్క ృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన విద్యార్థులకు పూర్తిస్థాయి లో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. పాఠశాల, కళాశాలలకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి విద్యార్థిని, విద్యార్థులకు ఆటవీడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్క ృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, ఆదివాసి గిరిజనుల సంస్క ృతి భాష గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను పి ఓ రాహుల్ నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న క ృషికి మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.అలాగే మ్యూజియం ప్రాంగణంలో చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన బోటింగ్ పాయింట్, సెల్ఫీ పాయింటు, పాతకాలపు ఇండ్లు చూడముచ్చటగా ఉన్నాయని, చిన్నపిల్లల కోసం ఏర్పాటుచేసిన క్రీడాస్థలం చాలా బాగుందని అన్నారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు సంధ్యారాణి, ప్రసన్న, పావని, రమాదేవి, వీణ, ఉపాధ్యాయినీలు వరలక్ష్మి, రేవతి, మోహిని, ఊర్మిళ, స్వప్న ప్రియ, నాగమణి మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, మాధవి, చలపతిరావు విద్యార్థినీ విద్యార్థులు, బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి పలువురి సస్పెన్షన్..

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 25**

చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులను గ్రామ కాంగ్రెస్ నాయకుల నిర?యం మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పలువురిని సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యక్రమానికి పాల్పడినందున 7మంది నాయకులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.వీరికి పార్టీతో ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.వీరిలో కంది నారాయణరెడ్డి,నన్నెబొయిన రమేష్ యాదవ్,సాధు మధు సుధన్ రెడ్డి,ఎనగందుల జయేందర్ రెడ్డి,చిట్టే రవి కుమార్,ధోని కమలమ్మ,చేవ్వ వెంకన్న లు ఉన్నారు.



